TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.12, Himayatnagar, Hyderabad-500029,Telangana State, Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో శనివారం 'చంద్రం' భవన్‌లో **"ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. విభజన జాప్యం వల్ల తెలంగాణకు జరుగుతున్న నష్టాలు, కష్టాలు" అనే అంశంపై** 160వ చర్చ కార్యక్రమం జరిగింది.
ఇందులో వక్తలుగా–
శ్రీ ఎస్. బాబు, ప్రెసిడెంట్, తెలంగాణ ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్, శ్రీ ఇ.అశ్వద్ధామారెడ్డి, జనరల్ సెక్రటరీ, తెలంగాణ మజ్దూర్ యూనియన్, శ్రీ కె. రాజిరెడ్డి, జనరల్ సెక్రటరీ, తెలంగాణ ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్, శ్రీ డి.ఆనందం, చైర్మన్, తెలంగాణ ఆర్‌టిసి జాక్, శ్రీ హరికిషన్, ప్రెసిడెంట్, తెలంగాణ ఆర్‌టిసి బిసి వెల్ఫేర్ అసోసియేషన్, శ్రీ ఎ.వి.రాజు, ప్రెసిడెంట్, తెలంగాణ ఆర్‌టిసి వర్కర్స్ యూనియన్, శ్రీ ఎస్ గోవర్ధన్ ముదిరాజ్, జనరల్ సెక్రటరీ, బిసి వెల్ఫేర్ అసోసియేషన్, శ్రీ సురేందర్, ప్రెసిడెంట్, తెలంగాణ ఆఫీసర్స్ అసోసియేషన్, శ్రీ వాసుదేవరావు, జనరల్ సెక్రటరీ, తెలంగాణ సూపర్‌వైజర్స్ అసోసియేషన్, శ్రీ జయరామ్, ప్రెసిడెంట్, ఆఫీస్ స్టాఫ్ వెల్ఫేర్ అసోసియేషన్, శ్రీ అబ్రహాం, జనరల్ సెక్రటరీ, తెలంగాణ ఆర్‌టిసి, ఐఎన్‌టియుసి, శ్రీ రమేష్ కుమార్, ప్రెసిడెంట్, భారతీయ మజ్దూర్ సంఘం (బిఎంఎస్) (బిజెపి), శ్రీ జి.ఆంజనేయులు గౌడ్, సలీం, కన్వీనర్, టిజాక్ మరియు జనరల్ సెక్రటరీ, తెలంగాణ ఆర్‌టిసి వర్కర్స్ యూనియన్. తదితరులు వక్తలుగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా:
1. ఆస్థుల విభజన 2. ఉద్యోగుల విభజన.
* ఉద్యోగుల విభజన అడ్మినిస్ట్రేషన్ పరంగా జరగాలి. దానివల్ల ఉద్యోగులకు ఆర్థిక సౌలభ్యం మరియు అధికారులకు పరిపాలనా సౌలభ్యం జరుగుతుంది. పదోన్నతులు వస్తాయి. ఉద్యోగులకు ఆర్థిక లాభం చేకూరుతుంది. విభజన త్వరగా జరుగకపోవడం వలన పదోన్నతులు లేకుండానే ప్రతినెలా రిటైర్మెంట్‌లు జరగడంతో ఉద్యోగులకు కష్టాలు, నష్టాలు జరుగుతున్నాయి. ఈ ప్రక్రియకు ప్రత్యేకంగా ఒక ఐఎఎస్ స్థాయి అధికారిని నియమించి ఎస్ఆర్ఓ డిపార్ట్‌మెంట్‌లో తగిన సిబ్బందిని ఏర్పాటు చేయాలి.
* ఆస్థుల విభజన గురించి షీలాబేడి కమిటీ రిపోర్ట్ లేదని ఆంధ్రప్రాంతం వారు విచారణ వేస్తున్నారు. ప్రస్తుతం ఈ అంశాన్ని ప్రక్కనపెట్టాలి.
* ఆస్థుల విషయంలో నివేదికలు అందిన తరువాత ఎక్కడి ఆస్థులు అక్కడే ఉండే విధంగా చూడాలి. సీమాంధ్ర ప్రాంతంలో ఉన్న ఆస్థులను కూడా లెక్కగట్టాలి.
* ఆస్థుల పంపకం జరిగితే తెలంగాణ ప్రాంతం నష్టపోతుంది. ఎందుకంటే ఇంతకంటె ఎక్కువ ఆస్థులు సీమాంధ్ర ప్రాంతంలో ఉన్నాయి.
* అన్ని రకాల.. అంటే వాహన, ఆయిల్, టైర్ వినియోగంలో ప్రపంచ రికార్డు సాధించిన ఘనత ఆర్‌టిసి కార్మికుల స్వంతం. రాష్ట్ర రవాణా సంస్థ విభజనలో తెలంగాణ అంటే హైద్రాబాద్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ద్వారా సంక్రమించిన స్థిర, చర ఆస్తులను బేషరతుగా తెలంగాణ ఆర్‌టిసికి చెందాలని కోరుతున్నాం.
* రిక్రూట్‌మెంట్స్ ఆగిపోయినందున, ప్రమోషన్స్‌లో జాప్యం జరుగుతున్నందున విభజన ప్రక్రియ వేగవంతం చేయాలి.
* ఆప్షన్స్ విషయాలలో ముఖ్యంగా ఎస్‌సి/ఎస్‌టిలకు ఇచ్చిన ఆప్షన్స్‌ని తప్పకుండా కాపాడాలి.
* విభజన చట్టప్రకారం నిర్ణయించేవాటిని బలపరుస్తున్నాము.
* నేటి తెలంగాణ రాష్ట్ర సాధనకై పోరాడిన యువత ఉద్యోగాల వేటలో నిరాశ, నిస్పృహలకు దారితీసే అవకాశాలు మెండుగాఉన్న ఇప్పటి పరిస్థితులలో ఉద్యోగ అవకాశాలు గల ఏకైక ప్రజా రవాణా వ్యవస్థను విస్తరింపిజేసి, ఇంకా తెలంగాణలో 30 డిపోలు దాదాపు 30,000 మంది యువకులకు ఉద్యోగ అవకాశాలు కలుగుతాయి. వ్యక్తిగత వాహనాలు తగ్గి వాతావరణ

TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.12, Himayatnagar, Hyderabad-500029,Telangana State, Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

పారిశుధ్యానికి, పర్యావరణ సమతుల్యతను కాపాడే జీవ పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత తెలంగాణ ప్రభుత్వంపై ఉన్నది.
* ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వంలో అమలులో ఉన్న 4-10 తరగతి విద్యాభ్యాసం ఆధారంగా స్థానికతను గుర్తించి స్థానిక వ్యక్తులనే ఉద్యోగాలలోకి తీసుకోవాలి.
* కమల్‌నాథన్ కమిటీ సిఫార్సులు తెలంగాణ వ్యతిరేక సిఫార్సులుగా భావిస్తున్నాం. అవి ఉద్యోగులకు హానికరంగా ఉన్నాయి. రకరకాల రిజర్వేషన్స్, ఆప్షన్స్ ఇవ్వడంవలన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రధానోద్దేశ్యం దెబ్బతింటుంది.
* 10 జిల్లాల్లోగల భూభాగాలలో గల కార్మికులు మరియు అధికారులు , ముంపు మండలాలు (7) మండలాలలోని వారిని తెలంగాణకే కేటాయించాలి.
* బస్సుల ఆపరేషన్ కి సంబంధించి అంతర్‌రాష్ట్ర ఒప్పందం జరుగకపోవడంవలన తెలంగాణ ఆర్టీసీ బాగా నష్టపోతుంది. ఎందుకంటే అంతర్‌రాష్ట్ర ఆపరేషన్స్ ఆంధ్రప్రాంతం నుండి ఎక్కువ ఉన్నాయి.
* ఆర్‌టిసిలో విభజన జరిగినపుడు కార్మికులకు లాభాలు చేకురును. అదేవిధంగా అంతర్ రాష్ట్ర సర్వీసులు ఒప్పందం ప్రకారం ఆంధ్రానుండి సుమారు 2500 బస్సులు నడుస్తున్నాయి. ఒప్పందం ప్రకారం తెలంగాణ రాష్ట్రానికి కూడా దానిలో సగం అంటే 1250 బస్సులు తెలంగాణకు ఇవ్వాలి. దాని ప్రకారం మనం బస్సులు నడిపినపుడు వచ్చే ఆదాయం తెలంగాణ రాష్ట్రానికే చెందుతుంది.
* ఎన్ఎస్ఆర్‌టి నిజాం స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు నుండి ఎపిఎస్ఆర్‌టిసి కి సంక్రమించిన ఆస్థులు టిఎస్ఆర్‌టిసికి ప్రత్యేకంగా కేటాయించాలి.
* ఎపిఎస్ఆర్‌టిసి పునాదులు ఎన్ఎస్ఆర్‌టి పై నిర్మించబడినది. నాటి నైజాం ప్రభుత్వం ప్రజల సంక్షేమంకై రోడ్డు, రైల్వే లైనుల నిర్మాణం చేపట్టబడింది. తదనంతరం రాష్ట్రాల కలయికపై ఏర్పడిన ఎపిఎస్ఆర్‌టి 1958 నవంబరు 1న 16 డిపోలు, 609 బస్సులు, 5081 కార్మికులతో ప్రారంభమై దినదినాభివృద్ధి చెంది, ఎక్కువ బస్సులు కలిగిన, ఎక్కువ కార్మికులకు జీవనోపాధి ఇచ్చిన సంస్థగా 1999 గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించింది.
* విభజన ప్రక్రియ కొరకై కేటాయించిన నిధులు (ప్రభుత్వంచే) ఆర్‌టిసి సంస్థ ఖర్చుపెడ్తోంది. దాని జవాబుదారీతనం కావాలి.
* టిఆర్‌టిసి కార్పొరేషన్‌ను 4 జోన్‌లుగా విభజించడాన్ని వ్యతిరేకిస్తున్నాము.
* ముంపు మండలాల విషయంలో ఉద్యోగులకు ప్రస్తుతం ఉన్న విధి, విధానాలను యధావిధి కొనసాగించాలి. ఈ ఒప్పందం జరిగితే డిపోలు వృద్ధి చెందుతాయి. తెలంగాణలో ఉద్యోగుల సంఖ్య పెరుగుతుంది. నిరుద్యోగ సమస్య కొంతవరకూ తగ్గుతుంది. తెలంగాణ ప్రాంతం అభివృద్ధి జరుగుతుంది.
ఈ కార్యక్రమంలో తెలంగాణ రిసోర్స్ సెంటర్ చైర్మన్ ఎం. వేదకుమార్,బి.సత్యనారాయణ, ప్రొ॥ వేలాద్రి, సయీద్ సాబేర్, రామస్వామి, హనుమంతరావు, అన్వర్‌పటేల్, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ రిసోర్స్ సెంటర్**